క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



చెక్కు అందిస్తున్న ఇస్మాయిల్

మార్కాపురం: ఆపదలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం అందించిన రూ.10 వేల ఆర్థిక సాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు శుక్రవారం సాయంత్రం వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ అందించారు. 17వ వార్డులో నివాసముంటున్న బుక్కె వెంకటేశ్వరనాయక్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు వైఎస్సార్ బీమా మంజూరు కావడంతో తక్షణమే ఆర్థికసాయాన్ని కుమారుడు శివప్రసాద్ నాయక్‌కు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మస్తాన్, సీయం ఖాశీం, కరీముల్లా, హనీఫ్, ఆటోబాబు పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీల నూతన కార్యవర్గం ఎన్నిక



అధ్యక్షురాలు కొండెబోయిన రేణుక

మార్కాపురం రూరల్: ఏపీ మెప్మా ఆర్పీ ఉద్యోగుల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో శుక్రవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కొండెబోయిన రేణుక, ఉపాధ్యక్షురాలిగా షేక్ మహబున్నీ, సుధారాణి, సహాయ కార్యదర్శిగా వై.మల్లీశ్వరి, ఈ.లక్ష్మీదేవి, కోశాధికారిగా రోజా మాధవిని ఆర్పీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మాజీ జిల్లా నాయకులు డీకేఎం రఫీ, సోమయ్య, పట్టణ కార్యదర్శి పి.రూబెన్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు జవ్వాజి రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు మన ఊరికి మన శివన్న

కురిచేడు: మన ఊరికి మన శివన్న కార్యక్రమం శనివారం సాయంత్రం 6 గంటలకు మండలంలోని పడమర వీరాయపాలెంలో నిర్వహిస్తున్నట్లు కార్యాలయ ప్రతినిధులు యానాదిరెడ్డి, సోమరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

ముండ్లమూరు: పేదలకు జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు వైద్యాధికారి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మండలంలోని కెల్లంపల్లిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంతో వైద్య పరీక్షలు చేశారు. 416 మందికి వైద్య పరీక్షలు చేశారు. మందులు అందజేశారు. సర్పంచ్ జమ్ముల గురవయ్య, ఒంగోలు రిమ్స్ వైద్యాధికారి సుష్మ, కంటి వైద్య నిపుణులు నరసింహారావు, సీహెచ్ఓ నారాయణరావు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

మార్కాపురం టౌన్: పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవస్థానంలో గత రెండు రోజుల నుంచి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం అమ్మవారికి లక్ష్మీ పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. డాక్టర్ చప్పల్లి కనకదుర్గ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కార్యదర్శి చెంచయ్య తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్న సంతర్పణ చేశారు.

48 పనులకు తీర్మానం

గిద్దలూరు రూరల్: స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో మొత్తం 48 పనులకు తీర్మానం చేశారు. నగర పంచాయతీలోని తాగునీటి సమస్య, డ్రైనేజీ వంటి ఇతర సమస్యల పరిష్కారం కోసం 48 పనులు గుర్తించి రూ.70 లక్షల ను కేటాయిస్తున్నట్లు తీర్మానించారు. కమిషనర్ వి.శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపికా, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి

పొదిలి: వినియోగదారుల హక్కులు పరిరక్షించేందుకు రక్షణ సమితి కృషి చేస్తోందని అధ్యక్షుడు ధర్నాసి రామారావు చెప్పారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలోనాయన మాట్లాడారు. వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖరరెడ్డి, రక్షణ సమితి కార్యదర్శి జేబీ షా తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

పొదిలి: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కోటయ్య శుక్రవారం రాత్రి తెలిపారు. వివరాలు.. మర్రిపూడి అడ్డరోడ్డు వద్ద రమణమ్మ అనే మహిళ అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా తమ సిబ్బందితో దాడి చేసి అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితురాలి నుంచి 50 క్వార్టర్ బాటిళ్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

భయంతోనే టీడీపీ పొత్తులు

● వై.పాలెం ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్



చెక్కులు పంపిణీ చేస్తున్న వై.పాలెం ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: ఒంటరిగా పోటీకి దిగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసి పచ్చ నేతలు భయంతో కాళ్లబేరాలు ఆడి జనసేన, బీజేపీతో పొత్తులు కుదుర్చుకున్నారని, జరగబోయే ఎన్నికల్లో ఆ పార్టీలన్నింటినీ కలిపి చిత్తు చిత్తుగా ఓడించేందుకు రాష్ట్ర ప్రజలు «సిద్ధం»గా ఉన్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 43 సంవత్సరాల చరిత్ర కలిగిన టీడీపీ 14 సంవత్సరాల క్రితం ఆవిర్భావించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భయపడుతోందని, కేవలం ప్రజల్లో ఆదరణ లేకపోవడమే అందుకు కారణమన్నారు. టీడీపీ పాలనలో చంద్రబాబునాయుడు తాను చేసిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేక పోయాడని, పేద ప్రజలకు మేలు జరిగే ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు చేయకపోవడంతోనే ఆ తర్వాత వచ్చిన ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించారని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి, జెడ్పీటీసీలు చేదూరి విజయ భాస్కర్, వాగ్యానాయక్, మాకం జాన్‌పాల్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కె.ఓబులరెడ్డి, ఎస్.పోలిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్లు సయ్యద్ జబీవుల్లా, చల్లా ఎల్లారెడ్డి, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, మహిళా సంఘం నాయకురాలు సరళ, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, పబ్బిశెట్టి శ్రీను, ఏకుల ముసలారెడ్డి, బి.బాలచెన్నయ్య పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

యర్రగొండపాలెం: అనారోగ్యంతో బాధపడుతూ వైద్యశాలలో చికిత్స చేయించుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.14.45 లక్షల చెక్కులను శుక్రవారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పంపిణీ చేశారు. పుల్లలచెరువుకు చెందిన ఎస్.వెంకటేశ్వర్లుకు రూ. 3 లక్షలు, డి.చిన్నగాలిరెడ్డికి రూ.2.20ల క్షలు, యర్రగొండపాలేనికి చెందిన అట్ల రమణమ్మకు రూ.55 వేలు, త్రిపురాంతకానికి చెందిన ఇంజం రామయ్యకు రూ.3.50 లక్షలు, వంకాయపాటి శ్రీలక్ష్మికి రూ.4.50 లక్షలు, పరిమి సాయికుమార్‌కు రూ.70 వేలు ప్రకారం చెక్కులు ఆయన అందచేశారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ వాగ్యానాయక్, త్రిపురాంతకం మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.పోలిరెడ్డి పాల్గొన్నారు.

దమ్మున్న నాయకుడు సీఎం జగన్



పొదిలిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న కృష్ణ చైతన్య



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న కృష్ణ చైతన్య

పొదిలి రూరల్: ప్రజలకు తన ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరితేనే ఓటు వేయాలని కోరిన దమ్మున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ యువ నాయుడు అన్నా కృష్ణ చైతన్య పేర్కొన్నారు. శుక్రవారం పొదిలి విశ్వనాథపురంలోని పిచ్చిరెడ్డితోట, నిర్మల కాన్వెంట్ వీధిలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడిచిన 58 నెలల్లో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. 2014 ఎన్నికల్లో 600కు పైగా హామీలిచ్చి అమలు చేయని చంద్రబాబు.. అదే తరహాలో మరోమారు మోసం చేసేందుకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా వెంకట రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు, కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసులు, ఎస్‌కే నూర్జహాన్‌బేగం, మాజీ ఎంపీపీ నరసింహారావు, మాజీ డీ్పటీసీ సాయి రాజేశ్వరరావు,ఉడుముల వరలక్ష్మమ్మ,పిచ్చిరెడ్డి, మల్లాపురంనరసింహులు,పులిగొర్ల శ్రీనివాసరావు, జాకీర్,ఫిరోజ్, సింగారెడ్డివెంకటేశ్వర్లు,ముక్కు శ్రీను తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పొదిలి రూరల్: ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు అన్నా కృష్ణ చైతన్య పేర్కొన్నారు. శుక్రవారం పొదిలి మండలంలో పది మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.7.36 లక్షల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచడం ద్వారా పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం కొండంత భరోసా ఇస్తోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే జగనన్న ధ్యేయం

● డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాదరెడ్డి

దర్శి: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగించారని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని తూర్పు వెంకటాపురంలో మన ఊరు మన శివన్న కార్యక్రమం శుక్రవారం జరిగింది. గ్రామంలోకి వచ్చిన శివప్రసాద్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం తీసుకురావడం కోసం సీఎం జగన్ అహర్నిశలూ శ్రమిస్తున్నారని కొనియాడారు. వలంటీర్లు నేరుగా లబ్ధిదారుల నివాసాలకే వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివరించి అర్హులకు అందేలా చూస్తున్నారని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ నాడు-నేడు, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. రానున్న ఎన్నికల్లో తన కుమారుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, మానుగుంట వెంకయ్య, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కేవీ రెడ్డి, మాజీ సాగర్ ప్రాజెక్టు వైస్ చైర్మన్ సద్దిపుల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్నపూస బాపిరెడ్డి, ఎంపీటీసీ భూదాడ కమలమ్మ, సర్పంచి ఆరేటి లక్ష్మి వెంకటరెడ్డి, అంజిరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు

ఏబీఎం ఆస్తులపై అసత్య ప్రచారం

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని ఏబీఎం ఆస్తులపై సాగుతున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని మార్కాపురం బాప్టిస్టు ఫీల్డు అసోషియేషన్ ప్రతినిధులు విజయభాస్కర్, చక్రవర్తి, ప్రేమకుమార్ కోరారు. శుక్రవారం సాయంత్రం ఎస్‌బీబీ చర్చిలో వారు మాట్లాడుతూ.. ఏబీఎం భూములపై నాదెళ్ల సుబ్రహ్మణ్యం ఇచ్చిన సమాచారం అవాస్తవమని చెప్పారు. కావలి పీఏబీసీ వారికి మార్కాపురం ఏబీఎం భూములపై యాజమాన్య హక్కు లేదనే విషయమై కలెక్టర్, కమిషనర్, రెవెన్యూ అధికారులకు గతంలోనే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 2002లోనే పాఠశాల ముందు నిర్మించిన తాత్కాలిక కట్టడాలను తొలగించాలని అప్పటి తహసీల్దార్ ఆదేశాలిచ్చినా తొలగించలేదన్నారు. ఈ విషయంపై హైకోర్టు ఇంజక్షన్ ఆర్డర్ కూడా 2002లో ఇచ్చిందన్నారు. తాము ఏబీఎం ఆస్తులపై న్యాయ పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.

ఆలయాలను దర్శించుకున్న శివస్వామి

త్రిపురాంతకం: శ్రీబాలాత్రిపురసుందరీదేవి, శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయాలను శైవక్షేత్ర కోటిలింగాల పీఠాధిపతి శివస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. త్రిపురాంతకం ఆలయాలకు వచ్చిన ఆయనకు అర్చకులు ప్రసాదశర్మ, విశ్వనారాయణ శాస్త్రిలు స్వాగతం పలికారు.

ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారం



బోర్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ చంద్రశేఖరరెడ్డి

పొదిలి: నగర పంచాయతీ పరిధిలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామని కమిషనర్ చంద్రశేఖరరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. వాటర్ ప్లాంట్ల యజమానులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని చెప్పారు. నీరు, పారిశుధ్య సమస్యలుంటే తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. విశ్వనాథపురం మూడోలైన్‌లో డీప్ బోర్‌ను తక్షణమే పరిష్కరిస్తామని స్థానికులకు భరోసా ఇచ్చారు.

చట్టాలపై అవగాహన

మార్కాపురం టౌన్: వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వస్తువుల నాణ్యత, ధరలు, చట్టాలపై శుక్రవారం పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఎం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు వినియోగదారుల హక్కులు, చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందించారు.

పరిశీలకునిగా హనుమారెడ్డి



హనుమారెడ్డిని సన్మానిస్తున్న తాటిపర్తి

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యుడు వెన్నా హనుమారెడ్డిని ఆ పార్టీ వై.పాలెం నియోజకవర్గ పరిశీలకునిగా నియమించింది. ఈ మేరకు శుక్రవారం నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. హనుమారెడ్డి సేవలు నియోజకవర్గంలో తాము ఉపయోగించుకుంటామన్నారు.

తాత్కాలిక ప్రాతిపదికపై 8 మందికి ఉద్యోగాలు



కమిషనర్‌ను సన్మానిస్తున్న తాత్కాలిక ఉద్యోగులు

మార్కాపురం టౌన్: మార్కాపురం మున్సిపాలిటీలో పనిచేస్తూ వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు తాత్కాలిక ప్రాతిపదికపై శుక్రవారం కమిషనర్ కిరణ్ నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు నాసరయ్య, ఖాశిం ఆధ్వర్యంలో కమిషనర్‌ను ఘనంగా సన్మానించారు.

నేడు ఇంటింటికీ వైద్య పరీక్షలు

ముండ్లమూరు: మండలంలోని పెద ఉల్లగల్లు పంచాయతీలో ఎర్రెద్దుల సుబ్బమ్మ, సుబ్బారెడ్డి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ప్రతి ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ట్రస్టు చైర్మన్ వైసీహెచ్ అనంతరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు.

రేపు కంటి వైద్య శిబిరం

మండల కేంద్రం ముండ్లమూరులోని సాయిబాబా ఆలయం ఎదుట శ్రీ విశ్వభారతి పబ్లిక్ స్కూల్లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆస్పత్రి పెదకాకాని వారితో ఎర్రెద్దుల సుబ్బమ్మ, సుబ్బారెడ్డి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్టు చైర్మన్ అనంతరెడ్డి తెలిపారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్, ఓటరు కార్డు, రేషన్ కార్డు జిరాక్సు తీసుకు రావాలన్నారు. వివరాలకు 9010600808 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు బిగ్‌హెల్ప్ చేయూత

తర్లుపాడు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 16 మంది విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో ఫిబ్రవరి, మార్చి నెలలకుగాను కాస్మోటిక్స్, పోషకాహార కిట్లు, దుస్తులను శుక్రవారం అందించారు. సంస్థ ప్రతినిధులను హెచ్ఎం సుధాకర్ అభినందించారు. సంస్థ డైరెక్టర్ శ్రీనివాసులు, ప్రతినిధి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బూచేపల్లి ఆర్థిక సాయం



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ముండ్లమూరు: మండలంలోని బొప్పూడివారి పాలెం గ్రామానికి చెందిన గొర్రె పిల్లల బాధిత రైతు కొనికి వెంకటేశ్వర్లు యాదవ్ కుటుంబానికి దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి రూ.60 వేల ఆర్థిక సాయం శుక్రవారం అందజేశారు. గ్రామానికి చెందిన కొనికి వెంకటేశ్వర్లు యాదవ్ రైతుకి చెందిన 15 గొర్రె పిల్లలు గురువారం ప్రమాదవశాత్తు నిప్పంటుకుని మృతి చెందాయి. సమాచారం తెలుసుకున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి గ్రామానికి చేరుకొని బాధిత రైతును పరామర్శించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత రైతుకు రూ.60 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట వైస్ ఎంపీపీలు బంకా రమణమ్మ నాగిరెడ్డి, వేముల పద్మావతి జానకిరామయ్య, సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, గ్రామ సర్పంచ్ ఇంజం అంజమ్మ, నాయకులు మంగమూరి సుబ్బారావు, మెట్ల వెంకటేశ్వర్లు, అబ్బుని అంజిరెడ్డి, ఇరుగుల కొండారెడ్డి, చింతలపల్లి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు గాదె నాసరరెడ్డి, గొర్రెల పెంపకందార్ల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు ఉన్నారు.



గజమాలతో బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాదరెడ్డికి స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

ప్రజలకు చంద్రబాబు చేసింది శూన్యం

దర్శి: 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు ప్రజలకు చేసింది శూన్యమని, ఇతర పార్టీల కాళ్లు పట్టుకుని పొత్తులు పెట్టుకుని గెలవాలనుకోవడం ఆయన నైజమని వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని 16వ వార్డులో మన ఊరు మన శివన్న కార్యక్రమం శుక్రవారం జరిగింది. గడియారం స్తంభం సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలకు క్రేన్ సాయంతో భారీ గజమాల వేసి తమ అభిమానం చాటుకున్నారు. పలు వ్యాపార సముదాయాలకు, ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ హారతులిచ్చి పూలు చల్లి ప్రజలు ఘన స్వాగతం పలికారు. శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ అందరి జీవితాలు మార్చే జగన్ కావాలో అబద్ధాలు చెప్పే చంద్రబాబు, పవన్‌లు కావాలో తేల్చుకోవాలని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని, వారి జీవితాల్లో వెలుగులు నిండాలని చేయూత, ఆసరా, అమ్మఒడి వంటి ఎన్నో పథకాలు పెట్టి ఇచ్చిన మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మహిళలకు అన్నీ రంగాల్లో 50 శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తన కుమారుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి, ఎంపీగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, వార్డు ఇన్‌చార్జ్‌లు అంకాల నాగయ్య, ఇరుగుల శ్రీనివాసరెడ్డి, అనుకోలు వెంకటరెడ్డి, కొల్లా భాస్కర్, పానుగంటి కోటేశ్వరావు, ఇరుగుల లక్ష్మి, ఎంపీపీ సుధాఅచ్చయ్య, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, నెడ్‌క్యాప్ డైరెక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, జగన్నాథం మోహన్‌బాబు, తుళ్లూరి బాబూరావు, ఆవుల జ్యోతి శివారెడ్డి, మండల కనీ్వనర్ వెన్నపూస వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కట్టికోట హరీష్, అంకాల శ్రీను, మాజీ జెడ్పీటీసీ దమెర్ల చంద్ర, మాజీ సర్పంచ్ చంద్రగిరి గురవారెడ్డి, దామెర్ల రామ్మోహన్, రాయల శ్రీను, చింతలపూడి శ్రీనివాసరెడ్డి, చెరుకూరి జగన్, అన్నవరపు రవి, మజ్జువలి, దేవత గుప్త, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కేవీ రెడ్డి, కొత్తమారం సత్యనారాయణరెడ్డి, కోట వంశీ, టైలర్ శ్రీను పాల్గొన్నారు.

అన్నా రాంబాబు విజయానికి కృషి చేయండి

● ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి



బోడపాడులో ప్రచారం చేస్తున్న జంకె

మార్కాపురం రూరల్: వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు విజయానికి కృషి చేయాలని ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి కోరారు. శుక్రవారం రాత్రి మండలంలోని బోడపాడు గ్రామంలో కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, అభివృద్ధి ముందుకు సాగాలన్నా జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవడం అవసరమన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, పార్టీ నాయకులు బొగ్గు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి చేయాలి

● మాజీ ఎమ్మెల్యే ఉడుముల



ప్రజలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల

అర్ధవీడు (కంభం): వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండలంలోని బొగోలులో శుక్రవారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిపై వివరించారు. రాష్ట్రంలో జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ సంక్షేమ ప్రధాతగా నిలిచారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలనను కొనసాగించుకోవడం కోసం ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేసి వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఏ ఒక్క పథకం అందాలన్నా జన్మభూమి కమిటీలు, టీడీపీ నాయకుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఉండేదన్నారు. నేడు రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి వలంటీర్ల ద్వారా నేరుగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవికుమార్ యాదవ్, సర్పంచ్ చేగిరెడ్డి పోతిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటుతోనే ప్రజాస్వామ్యానికి మనుగడ



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఏపీడీ భాస్కరరావు



ర్యాలీకి హాజరైన ఎంపీడీఓ రాజ్‌కుమార్

పెద్దారవీడు: ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యానికి మనుగడ ఉంటుందని ఎంపీడీఓ రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం పెద్దారవీడులో ఉపాధి హామీ పథకం సిబ్బంది ఆధ్వర్యంలో ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గురువారం పూరవీధుల్లో ర్యాలీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో స్వచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పార్టీల నాయకుల ప్రలోభాలకు గురి కాకుండా ప్రజాస్వామ్యయుతంగా ఓటు వేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువ గురించి ప్రజలకు వివరించారు. ఉపాధి హామీ పథకం ఇన్‌చార్జి ఏపీఓ మంత్రునాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ భాస్కరరావు అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని కోరారు. ఎంపీడీఓ పార్వతి, ఏపీఓ గురువరకుమార్, ఈటీపీఆర్‌డీ డి.రామాంజనేయులు, టీఏలు, ఎఫ్ఏలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
మార్కాపురం డివిజన్
99516 02963 (మార్కాపురం)
99122 25435 (గిద్దలూరు)
Office mail : sakshiongads@gmail.com